# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 320 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 3-1-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


## 14 నుంచే రైతు
# భరోసా

### కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- సమావేశమై పలు కీలక నిర్ణయాలు
- సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం
- జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశం
- అసలుసిసలు సాగుదారులకే సాయం





**హైదరాబాద్,**
రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, -మిగతా 2 లో



## ఖజానాను ఖాళీ చేసిన బీఆర్ఎస్

-ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది
-పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

**సిద్ధిపేట,**
పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, -మిగతా 2 లో



## చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

11మంది లాయర్ల బృందం ప్రయత్నాలు విఫలం

**ఢాకా,**
దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు. బంగ్లాదేశ్ లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ -మిగతా 2 లో



## భూభారతితో అందుబాటులోకి రానున్న రెవెన్యూ సేవలు

- చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే
- రెవెన్యూ సంఘాల నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం చేతుల మీదుగా టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ డైరీల ఆవిష్కరణ
- తహశీల్దార్ల బదిలీలు చేయాలని రేవంత్‌ను కోరిన వి.లచ్చిరెడ్డి...

**హైదరాబాద్, జనవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొత్త ఆర్వోఆర్ చట్టంగా భూభారతి త్వరలోనే అమల్లోకి రానుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భూభారతి రాకతో రాష్ట్రంలోని రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్త చట్టంతోనే భూ సమస్యలకు సైతం పరిష్కారం లభిస్తుందన్నారు. తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ), తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) నూతన సంవత్సర డైరీల ఆవిష్కరణ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డితో సీఎం -మిగతా 2 లో

## ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన
# సామాజిక కిరణం నరేష్ దండు

- గోల్డ్ మెడల్ సాధించిన చేతులతో గోడలపై రాతలు ఎవరికోసం
- జీవితమే సందేశంనరేష్ దండు ప్రతిభ, సేవల ప్రతీక
- పల్లె ప్రగతి నుండి ప్రజా ఉద్యమాల వరకు
- విద్యార్థి నాయకత్వం నుంచి సామాజిక నాయకత్వం వరకు
- పర్యావరణ ప్రేమతో పచ్చదనం పంచిన నాయకుడు
- సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాట యోధుడు
- తెలంగాణ సంస్కృతికి నరేష్ దండు నిధి
- చెట్టు = అమ్మ: పర్యావరణానికి ప్రాణం పోసిన వ్యక్తి
- సామాజిక మార్పుకు నిలువుటద్దం: నరేష్ గాథ
- ఉస్మానియా ఉసిరిపొలిన సామాజిక విప్లవ జ్యోతి




**హైదరాబాద్, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సామాజిక మార్పు సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన నరేష్ దండు (రామదండు నరేష్) ప్రతిభా ప్రదర్శనతో పాటు ప్రజా సేవలో తనదైన ముద్ర వేశారు. రామప్ప గుడి శిల్పం ఎంత అద్భుతమో, నరేష్ జీవిత ప్రయాణం అంత ఆదర్శనీయమైనది. గోల్డ్ మెడల్స్ చేతితో గోడల మీద రాసిన సామాజిక ఉద్యమం, చెట్టు = అమ్మ ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర - ఇవన్నీ నరేష్ దండు జీవితంలో వెలుగుచెరగని కాంతులు. -మిగతా 2 లో



## బీసీల పేరుతో కవిత రాజకీయ డ్రామా


- ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి
- కవిత బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోంది
- బీసీలను అడుగడుగున అణగదొక్కిన బీఆర్ఎస్
- ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలన పై బహిరంగ చర్చకు సిద్ధమా
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్**
కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం -మిగతా 7 లో

## సీఎంఆర్ కాలేజీ హస్టల్‌లో రహస్య చిత్రీకరణ

- విద్యార్థుల ఆందోళనపై మహిళా కమిషన్ స్పందన
- సుమోటాగా కేసు నమోదు...నివేదిక ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశం
- వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్



**హైదరాబాద్**
మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. -మిగతా 2 లో

# 14నుంచే రైతుభరోసా

(మొదటి తరువాయి)

భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

(మొదటి తరువాయి)

షన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్టు అనంతర పరిణామాలను దృష్టిలోపెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయజెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయనపైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఈ క్రమంలో కూడా ఆయనకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. గురువారం చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిపి ఆయన బెయిల్‌ను తిరస్కరించారు. దీంతో చిన్మయ్ దాస్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ విచారణ సమయంలో 11 మంది న్యాయవాదులతో కూడిన బెంచ్ విచారణలో పాల్గొన్నా కూడా, చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించలేదు. అంతకుముందు డిసెంబర్ 11న బంగ్లాదేశ్ కోర్టు దాస్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విధానపరమైన లోపాల కారణంగా తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరపున న్యాయవాది అపూర్బా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నారు. 2024 నవంబర్ 25న ఛటోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి చిన్మోయ్ కృష్ణ దాస్‌ను అరెస్టు చేసిన తరువాత, బంగ్లాదేశ్ న్యాయవాదుల బృందం ఈ కేసును విచారిస్తోంది. చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టు తరువాత 2024 నవంబర్ 25న చటోగ్రామ్‌లోని న్యాయస్థానం ఆయనపై దేశద్రోహం కేసులో విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నప్పటికీ, ఆయన తరపున న్యాయవాదులు బెయిల్ కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఛాతీ నొప్పి కారణంగా న్యాయవాది చిన్మోయ్ కృష్ణ దాస్ కార్డియాలజీ విభాగంలో చేరారు. భౌతిక అస్వస్థత కారణంగా జనవరి 2న చిట్టగాంగ్ కోర్టులో దేశద్రోహం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణ విచారణకు ఆయన హాజరుకాలేదు. చిన్మయ్ దాస్ అరెస్టుపై, దాస్ బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారని ఆయనపై వచ్చిన ఆరోపణల గురించి ఢాకా పోలీసులు తెలిపారు.

## ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన సామాజిక కిరణం "నరేష్ దండు"



ప్రజసమస్యల పైన పోరాటం



సామాజిక బాధ్యతతో నరేష్ దండు

(మొదటి తరువాయి)

అందరికి అందని సామాజిక విలువలతో, పర్యావరణ చైతన్యంతో, ప్రజాసేవతో, తెలంగాణ ఉద్యమంలో ప్రతిష్టాత్మక పాత్రతో ఆయన నడిచిన బాట యువతకు గొప్ప స్ఫూర్తి. రంగారెడ్డి జిల్లా నోముల వాస్తవ్యులు అయిన వెంకటయ్య, అండాలుల తనయుడు నరేష్ దండు విద్యలో విశిష్టత చూపి అనేక ఘనతలు సాధించారు. 10వ తరగతిలో 515 మార్కులతో మంచి పేరు సంపాదించారు. ఇంటర్మీడియట్‌లో 90 శాతం మార్కులతో దేవరకొండ టౌన్ టాపర్గా నిలిచారు. సిటీ కాలేజీలో డిగ్రీ (సైన్స్) పూర్తి చేసి, రసాయన శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పీజీ (బయోకెమిస్ట్రీ) పూర్తి చేసి క్యాంపస్ టాపర్గా నిలిచారు. నరేష్ చిన్నతనంలోనే కరువు వల్ల తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను గమనించి, వాటికి పరిష్కారం చూపించేందుకు నడుంకట్టారు. "చెట్టు = అమ్మ" ఉద్యమం ప్రారంభించి పల్లె ప్రజలలో చెట్ల పట్ల చైతన్యం తీసుకువచ్చారు. 10,000కి పైగా మొక్కలు నాటడమే కాకుండా, ప్రజల చేతులా కూడా మొక్కలు నాటింపజేశారు. వాల్ రైటింగ్ ద్వారా "చెట్టు = అమ్మ, చెత్త = రోగం" నినాదాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా ప్రచారం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నరేష్ దండు చేసిన సేవలు స్ఫూర్తిదాయకం. సిటీ కాలేజీ సైన్స్ విభాగం జేఏసీ కోఆర్డినేటర్‌గా నాయకత్వం వహించారు. అసెంబ్లీ ముట్టడి, పరీక్షల బహిష్కరణ వంటి అనేక కార్యక్రమాల్లో ముఖ్య భూమిక పోషించారు. ఉద్యమ సమయంలో గోషామహల్ స్టేడియంలో 24 గంటల జైలు జీవితం అనుభవించారు. ఉస్మానియా క్యాంపస్ నుంచి ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. నరేష్ దండు సామాజిక సేవలో ఎనలేని కృషి చేశారు. చెట్లు నరికి పాడుచేస్తున్న ప్రాంతాలను పచ్చదనంగా మార్చడం, పల్లె ప్రజల సమస్యలను సమాజం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, పేదలకు బియ్యం, విద్యార్థులకు బస్సు కిరాయిలు, ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించడం, వీధి కుక్కల సంరక్షణ, పాడుబడిన బావుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలకు అంకితభావంతో పనిచేశారు. నరేష్ దండు సాంస్కృతిక రంగంలోనూ అద్భుత సేవలు అందించారు. "రామదండు ర్యాలీ" ద్వారా సిర్సనగండ్ల రామాలయ అభివృద్ధికి నరేష్ దండుగా నిలిచారు. గత 15 సంవత్సరాలుగా లక్ష మందితో రామదండు ర్యాలీ నిర్వహిస్తూ, ఆ దేవాలయం అభివృద్ధి కోసం నిధులు సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. సంక్రాంతి, శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించి ఆధ్యాత్మికతను ప్రోత్సహిస్తున్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పునరుద్ధరించారు. తెలంగాణ జానపద కళాకారులను ప్రోత్సహిస్తూ, మారుమూల ప్రాంతాల్లో వారిని వెలుగులోకి తీసుకువచ్చారు. "ఓటు హక్కు", "పర్యావరణం" వంటి విషయాలపై పాటలు, రాసి ప్రజల చైతన్యాన్ని పెంచారు. నరేష్ దండు జీవితంలో చేసిన సేవలు, ఉద్యమాలు, ప్రజల కోసం పెట్టిన అంకితభావం గమనించి, ఆయనను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పురస్కారాలకు సూచించడమే సముచితం. తెలంగాణ ఏర్పడ్డాక కేసిఆర్ ప్రభుత్వం 'గ్రీన్ వీరుడు ' అవార్డ్ ప్రకటిస్తున్నట్లు జాతీయ మీడియా లో సైతం కథనాలు వచ్చాయి కానీ ప్రభుత్వం దానిని విస్మరించింది. పర్యావరణ పరిరక్షణ, తెలంగాణ ఉద్యమంలో నరేష్ దండు చేసిన కృషికి పద్మశ్రీ వంటి పురస్కారాలు చాలా తగినవి. నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ కార్యక్రమాల నుంచి ప్రేరణ పొంది జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన ఈ సామాజిక కార్యకర్తకు అన్ని స్థాయిల్లో గుర్తింపు రావాలి. "నరేష్ దండు" సామాజిక, పర్యావరణ, సాంస్కృతిక రంగాల్లో దేశానికి గర్వకారణం. అటువంటి మహనీయుడికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం అనివార్యం.తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నరేష్ దండుకు ప్రభుత్వ గౌరవం అందే రోజు దూరం లో మాత్రం లేదు.

# ఖజానాను ఖాళీ చేసిన బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

# సీఎంఆర్ కాలేజీ హస్టల్‌లో రహస్య చిత్రీకరణ

(మొదటి తరువాయి)

కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. కళాశాలల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థునులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థునులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# భూభారతితో అందుబాటులోకి రానున్న రెవెన్యూ సేవలు

(మొదటి తరువాయి)



రేవంత్‌రెడ్డి కొత్త ఆర్వోఆర్ చట్టం, దానిలోని ప్రధాన అంశాల గురించి చర్చించారు. ధరణితో రాష్ట్రంలో భూ సమస్యలు పెరిగాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులకు, ప్రజలకు రెవెన్యూ సేవలను వేగంగా, సులభంగా అందించే లక్ష్యంతోనే భూభారతిని తీసుకొస్తున్నట్టుగా చెప్పారు. జిల్లా స్థాయిలోనే అన్ని రకాల భూ సమస్యలకు పరిష్కారం లభించే విధంగా కొత్త చట్టంలో ఉందన్నారు. ఇదే కాకుండా రెవెన్యూ అధికారులకు సైతం వివిధ స్థాయిల్లో అధికారాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. కొత్త రెవెన్యూ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా సమర్ధవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా రెవెన్యూ అధికారుల, ఉద్యోగుల మీదనే ఉందన్నారు. భూభారతిలో కల్పించిన అధికారాల వికేంద్రీకరణతో క్షేత్రస్థాయిలోనే రైతులకు కావాల్సిన రెవెన్యూ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇదే కాకుండా ప్రతి రెవెన్యూ గ్రామంలోనూ ఒక రెవెన్యూ అధికారి ఉండేలా కూడా చూస్తున్నట్టుగా చెప్పారు.

**తహశీల్దార్ల బదిలీలను చేపట్టండి: వి.లచ్చిరెడ్డి**

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో తహశీల్దార్లను వివిధ జిల్లాలకు బదిలీ చేశారని ఈ సందర్భంగా వి.లచ్చిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశీల్దార్లను నేటి వరకు కూడా సొంత జిల్లాలకు బదిలీ చేయలేదన్నారు. దీంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎంకు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం సాధ్యమైనంత త్వరలోనే బదిలీల ప్రక్రియ జరిగేలా చర్యలు చేపట్టనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, శ్రీనివాసులు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, మహిళా అధ్యక్షురాలు సుజాతచౌహాన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పంచాంగం 3/1/2025,శుక్రవారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:51
సూర్యాస్తమయం: సాయంత్రం 5:50

**తిథి:**
శుక్ల పక్ష చవితి
ప్రారంభం: జనవరి 3 ఉదయం 1:08
ముగింపు: జనవరి 3 రాత్రి 11:39

**నక్షత్రం:**
ధనిష్ఠ
ప్రారంభం: జనవరి 2 రాత్రి 11:10
ముగింపు: జనవరి 3 రాత్రి 10:21

**శుభ సమయాలు:**
అమృతకాలం: మధ్యాహ్నం 12:18 నుండి 1:51 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు

**అశుభ సమయాలు:**
రాహుకాలం: ఉదయం 10:58 నుండి మధ్యాహ్నం 12:20 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:05 నుండి సాయంత్రం 4:27 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 9:02 నుండి 9:46 వరకు, మధ్యాహ్నం 12:42 నుండి 1:26 వరకు
వర్జ్యం: ఉదయం 5:15 నుండి 6:47 వరకు

# గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలి

**– కోదండ రామ్**



మనగల్లు,2 జనవరి (నీలగిరి ఎక్స్‌ప్రెస్) గ్రామీణ ప్రజలకు చట్టాలు, న్యాయ వ్యవస్థపై న్యాయవాదులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ, విద్యావేత్త, ప్రొఫెసర్ కోదండ రామ్ అన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడు సత్వర న్యాయం పొందేందుకు వీలుకలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరిని గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కోదండ రామ్ ఆవిష్కరించారు. ప్రతి ఏటా క్యాలెండర్, డైరీలను ముద్రించి ప్రజలకు అందిస్తున్న యాదిలాల్‌ను కోదండ రామ్ అభినందించారు. ప్రజా చైతన్య, సామాజిక సేవా కార్యక్రమాలలో న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం కోదండ రామ్‌ను పూలమాలు, శాలువాలతో యాదిలాల్ సత్కరించారు. సేవల మీదే సమాజంలో కీర్తి లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, వారు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలని కోదండ రామ్ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండె సత్యం, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోశాధికారి అర్థం నర్సింహ్మా, నాయకులు రాజిరెడ్డి, జానకి రామ్ రెడ్డి, గాజుల పద్మనాభం, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్లా వంశీచందర్ రెడ్డి



ఆమనగల్లు,2 జనవరి (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : ఆమనగల్లు మండల పట్టణ కేంద్రంలోని విటాయిపల్లి గ్రామంలో పుల్య నాయక్ కొడుకు శ్రీధర్ నాయక్ ను ఈరోజు మధ్యాహ్నం 1 గంటలకు పరామర్శించిన సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తామని, అన్ని విధాలా సహాయం అందిస్తామని తెలియజేశారు. వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ, “మా కుటుంబం మీ బాధలను పంచుకుంటుంది. మీకు అవసరమైన సహాయ సహకారాల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం” అని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల అధ్యక్షుడు జగన్, మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, టౌన్ అధ్యక్షులు మానయ్య, పర్వతాలు, పెరుమండ్ల వెంకట్ రెడ్డి, బాల్య నాయక్, రాగ్యా, ప్రసాద్, కృష్ణ నాయక్, ఖాదర్, శ్రీధర్, మాసయ్య, కొప్పు కృష్ణయ్య, కొప్పు సుదర్శన్, మల్లయ్య, రవీందర్, వాటర్ బాబా, మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు ఫరీద్, మహేష్, కొప్పు విజేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల వెళ్లే భక్తులకు బిగ్ అప్డేట్



శబరిమల,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్): అయ్యప్ప భక్తులకు శబరిమల ఆలయ బోర్డు కీలక సూచన చేసింది. అయ్యప్ప దర్శనం కోసం అటవీ మార్గంలో కాలినడకన వెళ్లే భక్తులకు జారీ చేసే ప్రత్యేక పాస్లు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించింది. వర్చ్యువల్ క్యూ లైన్ మరియు స్పాట్ బుకింగ్ ద్వారా వచ్చే భక్తుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. భక్తులు ఈ మార్పుకు అనుగుణంగా తమ యాత్రా ప్రణాళికలను సవరించుకోవాల్సి ఉంటుంది. భక్తులు దయచేసి వర్చ్యువల్ క్యూ లైన్ లేదా స్పాట్ బుకింగ్ ను ఉపయోగించి తమ దర్శనం కోసం ఏర్పాట్లు చేసుకోవాలని ఆలయ బోర్డు సూచించింది. ఈ నిర్ణయం భక్తులకు మరింత సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, ఆలయంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల పరిష్కారానికి ఉపయోగపడుతుందని ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు పేర్కొంది.

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నియామకాలు



హైదరాబాద్,2 జనవరి (నీలగిరి ఎక్స్‌ప్రెస్) రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా దండు రాహుల్ గుప్త, ప్రధాన కార్యదర్శిగా దోమ నరసింహ, కోశాధికారిగా నీలా రవీందర్ నియమితులయ్యారు. ఈ నియామకాలను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్తా మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఒక ప్రకటనలో ధృవీకరించారు. ఈ సందర్భంగా, నూతన నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్తా, జిల్లా అధ్యక్షులు గందే సురేష్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం కొత్త నాయకత్వంతో మరింత బలపడాలని, యువతలో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం పొందాలని ఆశిద్దాం. ఈ నియామకాల తర్వాత, సంఘం మరింత ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆర్యవైశ్య నాయకులు ఆకాంక్షించారు.

# ఉప్పల ట్రస్ట్ సేవలు అభినందనీయం





కడ్తాల్,జనవరి 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఉప్పల ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, చేస్తున్న సేవలు అభినందనీయమని, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు, మండల కేంద్రంలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, జడ్పిటిసి దసరత్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచి గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి లతో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా





వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ప్రజలకు సేవ చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారు తెలిపారు, ఈ వైద్య శిబిరంలో 650 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, మాజీ వైఎస్ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ సెవ్య నాయక్, మాజీ ఉప సర్పంచులు, కడారి రామకృష్ణ, పాండు నాయక్, గంప శీను, బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిక్య, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్ ప్రథమ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలి

**-మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు**



వర్ధన్నపేట,02జనవరి,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ సభకు మాదిగలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాస్ కమిటీ సభ్యులు,మాదిగలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం హన్మకొండలోని హోటల్ హరిత కాకతీయలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సభలకు రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ తప్పకుండా హాజరు కావాలని,అదే విధంగా జిల్లా కమిటీలు కూడా హాజరయ్యేలా ఆయా జిల్లాల నాయకత్వం చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా నాయకులందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





-ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు
- చల్లా వంశీచంద్ రెడ్డి
-నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు - మల్లు రవి
-నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్

**కడ్తాల్, 2 జనవరి (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్ధంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బటర్ ఫ్లై సిటీ మైదానంలో అట్టహసంగా ప్రారంభమైంది. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా AICC కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మరియు కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గార్లు విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లడుతూ మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్ధంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఎర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాలాల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్ నాయకులు జాంగిర్ బాబా, జాంగిర్ అలి, మలే మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా, సత్యం యాదవ్, యాదగిరి రెడ్డి, యాదయ్య గౌడ్, చందోజీ, వెంకటయ్య, బిక్షపతి, శంకర్, లకృతి నాయక్, నరేందర్, మల్లయ్య, తిరుపతి రెడ్డి, శేఖర్, మంకీ శ్రీను, లక్ష్మణ్ నాయక్, హీరాసింగ్, రాజేందర్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, జగన్, భరత్ యాదవ్, తులసీరామ్, నరేష్, మహేందర్, పురుషోత్తం, రాజు, రమేష్, మహేష్, సేవ్య, శ్రీను, పత్యా మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ దేవేందర్ గౌడ్, అనీల్ గౌడ్, చేగురి మహేష్, మహేందర్ రెడ్డి, కేశని మహేష్, ఇమ్రాన్, జగన్ యాదవ్ మరియు క్రీడాకారులు పాల్గోన్నారు.

# వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ దిశా కమిటీ సభ్యుడిగా నియామకం

**వెల్దండ, జనవరి 2 (వెల్దండ నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా పర్యవేక్షణ కమిటీ (దిశా) సభ్యుడిగా నియమితులయ్యారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి పియూష్ రంజన్ ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు పనితీరును అనునిత్యం పర్యవేక్షణ జరిపి ప్రజలకు అభివృద్ధి బాటలో నడిపించుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన




నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చంద్రారెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, స్థానిక ఎమ్మెల్యే కసిడి నారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దిశా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మోతిలాల్ నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, పర్వత్ రెడ్డి, కొయ్యల పుల్లయ్య, చెర్కూర్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, రాగా పెల్లి మాజీ సర్పంచ్ రాములు, కడారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై బీజేపీ సీనియర్ నాయకుడు బండేల రామచంద్రారెడ్డి ఆగ్రహం




**వెల్దండ, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండలంలో ఈరోజు రైతు జేఏసీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు బండేల రామచంద్రారెడ్డి రైతులతో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగమైన రుణమాఫీ అర్హులైన రైతులందరికీ జరగలేదని, ప్రతి గ్రామంలో సుమారు 100 మంది రైతులు బాధపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అందరికీ రుణమాఫీ చేస్తుందా లేదా చెయ్యకపోతే రైతులకు స్పష్టమైన కారణం తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ను కలుస్తామని, అదేవిధంగా రైతు భరోసా పై కూడా ప్రభుత్వం స్పష్టంగా రైతులకు తెలియజేస్తూ పంటలు వేసిన రైతులకు సాగు చేసిన భూమి ఎంత ఉన్నా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు కచ్చితంగా అమలు చేయాలని, లేని పక్షంలో ఈ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని, అదేవిధంగా ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ యన్నం శేఖర్ రెడ్డి, వెల్దండ మండల అధ్యక్షుడు కురిమిదే యాదగిరి, వెల్దండ మండల కార్యదర్శి ఆదోని శ్రీనివాసచారి, రామస్వామి, శశిధర్ రెడ్డి, రవికుమార్, శివప్రసాద్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శించిన కేవీయన్ రెడ్డి



**వంగూరు, జనవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో కొన్ని రోజుల క్రితం మాజీ సర్పంచ్ చంద్రమౌళి చనిపోవడం జరిగింది. చంద్రమౌళి మరణ వార్త తెలుసుకొని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి మాజీ సర్పంచ్ చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శించి, దశదినకర్మకు హాజరై చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ, "రంగాపూర్ మాజీ సర్పంచ్ చంద్రమౌళి మృతి చెందడం చాలా బాధాకరం. ఆయన మృతి రంగాపూర్ గ్రామానికి తీరని లోటు. చంద్రమౌళి సామ్యుడు, ఉదారత స్వభావం కలిగిన వ్యక్తి. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన వ్యక్తి" అని కొనియాడారు. చంద్రమౌళి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కే. మొగులయ్య, కే. శీను, ఎ. నాగయ్య, ఎ. నాగరాజ్, డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా,ఓక్కరు మృతి, 9 మందికి తీవ్ర గాయాలు

**చౌదర్ గూడా,2 జనవరి (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండల పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లాల్ పహాడ్ నుండి చౌదర్ గూడ మండలం వెళుతున్న ఆటో తుమ్మలపల్లి గేటు వద్ద ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జంగయ్య అనే వ్యక్తిపై ఆటో పడటంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న తొమ్మిది మందికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ప్రమాదం జరిగిన వెంటనే ఆటో డ్రైవర్ పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు ఆటో డ్రైవర్ ని పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ ఘటనతో తుమ్మలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# హర్యానాయకు ఘన నివాళి



**కడ్తాల్,జనవరి 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల పరిధిలోని మైసిగండి గ్రామానికి చెందిన హర్యా నాయక్ గురు వారం మృతి చెందారు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డిలు హర్యానాయక్ మృతదేహానికి పూలమాలలతో నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్యా నాయక్ చేసిన సేవలను కొనియాడారు, నివాళి అర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్, లచ్చిరాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

- డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్

**అచ్చంపేట, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు ఈనెల 15నుండి 22 వరకు జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర ఆలయాన్ని సందర్శించిన డాక్టర్ వంశీకృష్ణ, బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం స్వామివారి జాతర అభివృద్ధి పనుల గురించి పాలకమండలంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా, బ్రహ్మోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికారులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# వాకిటిశ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపినమాజీ మంత్రి



**వనపర్తి,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జిల్లా బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ కు జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, ఉంగ్లమ్మ తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము, ముద్దుసార్, వడ్డేమాన్ రవి, రాజేందర్,తోట.శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి

**వర్ధన్నపేట,02జనవరి, నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వర్ధన్నపేట మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు.హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్న మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని గురువారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఆయన వెంట కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కొయ్యాడ రాజు, తదితరులు ఉన్నారు.

# పట్టణ వ్యవసాయ కూలీలకు అన్యాయం జయ రాములు



**వనపర్తి, జనవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12 వేల సాయానికి లబ్ధిదారుల ఎంపికలో మునిసిపాలిటీలో జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు అన్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు అన్నారు. గురువారం సిపిఐ ఆఫీసులో సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడారు. ఉపాధి హామీ పథకం లో పనిచేసిన కూలీలలో వంద రోజులు పని చేసిన కూలీలను రూ. 12 000 వేల పథకానికి ఎంపిక చేసేందుకు ప్రభుత్వం పూనుకొందన్నారు. ప్రభుత్వం మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయటం లేదన్నారు. అందువల్ల మున్సిపాలిటీల్లో వ్యవసాయ కూలీపై జీవిస్తున్న భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ. 12000 సాయం అందదన్నారు. జిల్లాలో వనపర్తి ఆత్మకూర్ కొత్తకోట పెబ్బేరు అమరచింత మున్సిపాలిటీలు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీలలో పట్టణంతోపాటు, గ్రామాలు ఉన్నాయన్నారు. వనపర్తి పట్టణంలో రాజనగరం, శ్రీనివాసపూర్, నాగవరం, నర్సింగయ్య పల్లి, మెట్టుపల్లి తదితర గ్రామాలు ఉన్నాయన్నారు. ఆ గ్రామాల్లో చాలామంది వ్యవసాయ కూలీలని వారికి అన్యాయం జరుగుతుందన్నారు. అందువల్ల వారికి కూడా ఈ పథకం ప్రయోజనం అందాలంటే ఉపాధి హామీ పథకాన్ని ప్రాతిపదికగా తీసుకోకుండా భూమి లేని వ్యవసాయ కూలీలందరికీ రూ. 12 వేలు అందించాలన్నారు. లేదంటే కూలీలను సమీకరించి ఆందోళన చేస్తామన్నారు. కళావతమ్మ శ్రీరాము రమేష్ శ్రీహరి గోపాలకృష్ణ పృథ్వీనాదం జయమ్మ శిరీష సత్యనారాయణ చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, 2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** శ్రీవాసవి సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతనసంవత్సరం 2025 క్యాలెండర్ ను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆయన ఛాంబర్ లోగురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచేయని శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టిని అభినందించారు. సురేష్ శెట్టి చేపట్టే సేవాకార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. సురేష్ శెట్టి వ్యాపార దృక్పథం లేకుండా ఎలాంటి లాభంపేక్ష లేని సేవా కార్యక్రమాలను సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని పరిపూరి సురేష్ శెట్టి ఎన్నో ఏళ్లుగా సమాజసేవని దైవ సేవగా భావించిశ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నో ఉపయోగకార్ధమైనకార్యక్రమాలు నిర్వహిస్తూ కరోనా సమయంలో కూడా వాసవి సేవా సమితి ప్రజలకు సేవలు అందించిందని పూరి సురేష్ శెట్టి కలెక్టర్కు తెలపడంతో ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో భానురు నాగేంద్రం, గోనూరు వెంకటయ్య పూరి బాలరాజ్, చింత కర్ణాకర్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఆమనగల్లు,2 జనవరి (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ గురువారం కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలుసుకున్నారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, 2025 సంవత్సరమంతా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ విజయ్ రాథోడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కు. అనంత రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ గౌడ్, పిఏసీఎస్ డైరెక్టర్ జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కేబినెట్ సమావేశం సందర్భంగా ఒకరికొకరు న్యూ ఇయర్ విషెస్ చెప్పుకున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# మహిళకు దక్కిన అరుదైన గౌరవం..!

## -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..!



**షాద్ నగర్,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)** జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అరుదైన గౌరవం దక్కుతుందన్నారు భారతదేశ మహిళ మొట్టమొదటి ఉపాధ్యాయురాలని ఆమెకు విద్యతోనే ఆ కళ సాధ్యమైందని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులో రవాణా సౌకర్యం కల్పిస్తూ వారిని అన్ని రంగాల్లో రాణించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు..

## బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రాక

### -జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు



**వనపర్తి,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో ఉదయం 11 గంటలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించే జిల్లా కార్యవర్గ సమావేశానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు తెలియజేశారు. బిజెపి సంస్థాగత పర్వం లో భాగంగా గత రెండు మాసాలుగా నిర్వహిస్తున్న ప్రాథమిక సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వ నమోదు బూత్ కమిటీలను పూర్తి చేసుకున్నామని ప్రతి మండలంలో పోలింగ్ బూత్ కమిటీలలో 75% కమిటీలు పూర్తిచేసుకుని అర్హత సాధించిన మండల కమిటీ ఎన్నికలపై ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మార్గ నిర్దేశం చేయనున్నారని ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర,జిల్లా మండల నాయకులు పాల్గొననున్నారని అయన తెలియజేసారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

**ఇబ్రహీంపట్నం,జనవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలం నందివనపర్తి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ అయ్యావారిగూడెం ఫిడర్ పరిధిలోని విద్యుత్ మరమత్తులు మరియు చెట్ల కొమ్మలు తొలగించుట వలన ఈరోజు శుక్రవారం ఉదయం 10 గంటలకు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామ పరిధిలోని ఉన్న గృహాలకు, వ్యవసాయ పోలాలకు , నజ్దిక్ సింగారం గ్రామం పరిధిలోని వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## పతంగి సరదా మారింది ఘోరంగా



**భద్రాద్రి కొత్తగూడెం,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామవరంలో జరిగిన ఘోర ఘటనలో, ఒకరి పతంగి సరదా మరొకరి గొంతుకు బిగుసుకుపోయింది. ద్విచక్ర వాహనదారుడి మెడకు పతంగి మాంజా చుట్టుకోవడంతో తీవ్ర రక్తస్రావం అయింది. స్థానికులు అతన్ని కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఈ ఘటన స్థానికులను కలచివేసింది. పతంగి సరదా ఒకరి జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టింది. పతంగి మాంజా వల్ల ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

## మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ మహిళా నేతల శుభాకాంక్షలు




**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ మరియు మహిళా కార్యవర్గం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.
పున్నారెడ్డి మాట్లాడుతూ, “మహిళా నాయకత్వం గురించి అభినందించడం అభినందనీయ విషయం. మహిళలు పార్టీలో మరింత ప్రగతికి తోడ్పడాలని ఆశిస్తున్నాము.” అని అన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నూతన సంవత్సర సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఐఎన్టీయూసి నాయకులు, మైనారిటీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, “నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలు తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు అందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శు భాకాంక్షలు” అని అన్నారు.

## డిప్యూటీ మేయర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: గౌరవ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది సాయి, హరి కృష్ణ, రమేష్, అరుణ్, వెంకట్, నంద కిషోర్, శివ, రాహుల్, రవి గార్లు మరియు నాయకులు మంజునాథ్, దశరథ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానందకు కృతజ్ఞతలు తెలిపిన జీడిమెట్ల గ్రామస్తులు



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
132 డివిజన్ జీడిమెట్ల గ్రామం మీదుగా మెట్రో రైలు వెళుతున్నందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఎప్పటికీ రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేరడైజ్ నుండి మేడ్చల్ వరకు 23 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సాధించినందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానందను సాధన సమితి ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కృషిని ప్రతి ఒక్కరూ కొనియాడుతూ, పట్టు విడవని విక్రమార్కుల్లా మెట్రో పూర్తయ్యే వరకు కూడా నిద్రపోకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 132 డివిజన్ ముఖ్య నాయకులందరూ వచ్చి మెట్రో సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోజుకు రూ.48 కోట్ల జీతం.. ఎవరికంటే?



**హైదరాబాద్,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రపంచంలోనే అత్యధిక జీతం పొందుతున్న భారతీయుడు జగదీప్ సింగ్ అని అన్టాప్ నివేదిక పేర్కొంది. క్వాంటమ్ స్కేప్ వ్యవస్థాపకుడైన జగదీప్ సింగ్ ఆ కంపెనీ సీఈవోగా ఏడాదికి రూ.17,500 కోట్ల శాలరీ తీసుకుంటున్నట్లు తెలిపింది. అంటే నెలకు రూ.1,458 కోట్లు, రోజుకు రూ.48 కోట్లు. క్వాంటమ్ స్కేప్ స్థాపించక ముందు ఆయన పలు కంపెనీల్లో కీలక పదవుల్లో పనిచేశారు. ఈ విధంగా అత్యధిక జీతం పొందే భారతీయుడిగా జగదీప్ సింగ్ గుర్తింపు పొందారు.

## నర్సరీలను,ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణ



**ఉర్కొండ, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉర్కొండ మండల పరిధిలోని గుడిగాన్పల్లి, మాదారం, రాచాలపల్లి గ్రామాల్లో నర్సరీలను ఈరోజు సందర్శించడం జరిగింది. డిసెంబర్ నాటికి విత్తనాలు నాటవలసి ఉన్నా ఇంకా చేయలేదని ఎంపీడీవో కృష్ణ తెలిపారు. ఎంపీడీవో కృష్ణ మాట్లాడుతూ, “రెండు మూడు రోజుల్లో మండల పరిధిలోని అన్ని నర్సరీలో సీడ్స్ డిబ్బింగ్ పూర్తిచేయాలని ఆదేశించాను.” అని పేర్కొన్నారు. ఇందిరా మహిళ సర్వే చేయడం మరియు గుడిగంపల్లి, మాదారం గ్రామాల్లో సూపర్ చెక్ చేయడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీడీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్క మృతిచెందిందని బాధతో.. దాని చైన్‌తోనే ఉరేసుకున్న యజమాని



**బెంగళూరు,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెంపుడు కుక్క మరణాన్ని తట్టుకోలేక రాజశేఖర్ (33) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నగరంలోని హెగ్గడదేవనపురలో నివసిస్తున్న రాజశేఖర్, కొంతకాలంగా జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన కుక్కను బౌన్సీ అనే పేరుతో పెంచుకుంటున్నాడు. అయితే, బౌన్సీ అనారోగ్యంతో మరణించడంతో కుక్కను ఖననం చేసిన అనంతరం ఇంటికి వచ్చిన రాజశేఖర్, బాధతో కుక్కకు ఉపయోగించిన చైన్‌తో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. పెంపుడు జంతువుల పట్ల మనుషుల అనుబంధం ఎంత గాఢంగా ఉంటుందో ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో మనసు బలంగా ఉంచుకోవడం, మనకు నమ్మకమైన వ్యక్తులతో మాట్లాడటం ముఖ్యం. సమాజం మనకు అండగా ఉంటుంది.

## ఈనెల 5న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**ఎల్బీనగర్ జనవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం హైదరాబాదులో ఈనెల 5/1/2025 ఉదయం 10 గంటలకు మహిళా సంఘం, యువజన సంఘం, వాసవి సేవాదళ్, రాజకీయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహొూత్సవం సామ సరస్వతి ఫంక్షన్ హాల్ చంపాపేట్ నందు కలదు కావున రంగారెడ్డి జిల్లా నుండి ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణస్వీకారం మహొూత్సవాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి పల్లవి గుప్తా నారాయణ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు.

## వెల్దండలో శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**వెల్దండ జనవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



వెల్దండ మండలంలో స్వయంభు గా వెలసిన ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములు 41 రోజుల మాలాధారణ ధరించి ఇరుముడితో శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా, అయ్యప్ప స్వాములకు మరియు గ్రామ ప్రజలకు అన్నదాతగా నిలిచిన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల ఉమా మణిలా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మొట్ట వెంకటేష్ గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, నారాయణ, అలీ భాయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Celebration of the Birth Anniversary (Jayanthi) of Smt.Savitribai Phule W/o. Mahatma Jyotiba Phule falling on 03.01.2025 as "Women Teacher's Day" every year as State Function – Orders - Issued.

GENERAL ADMINISTRATION (POLITICAL.B) DEPARTMENT

G.O.Rt.No.9 DATED:02.01.2025

Note from Secretary to CM, dated:02.01.2025.

ORDER:

Government hereby declare that the Birth Anniversary (Jayanthi) of Late Savitribai Phule W/o. Mahatma Jyotiba Phule falling on 03.01.2025 be celebrated as "Women Teacher's Day" ...

The Prl.Secretary to Government, School/ Higher Education Dept., TG Secretariat, Hyderabad.
The All-District Collectors, Telangana State.
Copy to :
All Officers in Chief Minister's Office.
The Prl. Secretary to Governor, Telangana, Raj Bhavan, Hyderabad.
The P.S to Hon'ble Chief Minister / The P.S. to Minister (B.C. Welfare).
P.S to Chief Secretary to Govt. / P.S. to Secretary to Govt. (Poll).
P.A to Joint Secretary to Govt. (Protocol).
The General Administration (I&PR) Department.
SF/SC

// FORWARDED:: BY ORDER //

SECTION OFFICER

జనవరి 3న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ, ప్రతి సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ..!

## సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపై హర్షం



హైదరాబాద్, జనవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించటంపై సామాజికవేత్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. నీల రవీందర్ మాట్లాడుతూ, "సావిత్రిబాయి పూలే వంటి మహిళా శక్తులను గుర్తించి, వాటిని పురస్కరించడం మహత్తరమని భావిస్తున్నాను. ఈ ప్రకటన స్త్రీ శక్తిని, ఉపాధ్యాయ వృత్తిలో మహిళల కీలకతను మరింతగా ఉద్ఘాటిస్తుంది" అని చెప్పారు.

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం'?



అమరావతి,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)
'తల్లికి వందనం' పథకంపై మంత్రివర్గం చర్చించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ స్కీం అమలు చేయాలని చర్చించింది. ఇందుకు సంబంధించిన విధివిధానాలు త్వరలోనే ఖరారు చేయనున్నారు. కాగా ఈ పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికీ ప్రభుత్వం ఏడాదికి రూ. 15 వేలు అందించనుంది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ ఈ పథకం వర్తిస్తుందని ఎన్డీయే కూటమి మేనిఫెస్టోలో తెలిపింది.

## మహిళకు దక్కిన అరుదైన గౌరవం


**– బాలాజీ సింగ్**



కల్వకుర్తి,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)
జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంపై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అరుదైన గౌరవం దక్కుతుందన్నారు.భారతదేశ మహిళ మొట్టమొదటి ఉపాధ్యాయురాలని ఆమెకు విద్యతోనే ఆ కళ సాధ్యమైందని,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులో రవాణా సౌకర్యం కల్పిస్తూ వారిని అన్ని రంగాల్లో రాణించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

**– షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి**



షాద్ నగర్ ,2 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)
షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసిన షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మరియు హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పూజ



ఇబ్రహీంపట్నం,జనవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్షి నరసింహ స్వామి దేవాలయం లో అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం లో భువనగిరి పార్లిమెంట్ BRS పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో సిరికొండ మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలాధారులు భక్తులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు టి ఎస్ యు టి ఎఫ్ హర్షం...

**–అబ్దుల్లాపూర్మెట్ అధ్యక్షులు మహిపాల్ కరంటోత్, ప్రధాన కార్యదర్శి కె.సురేష్ ...**





అబ్దుల్లాపూర్మెట్,జనవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
చదువులతల్లి సావిత్రిభాయ్ పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎంతో కాలం గా డిమాండ్ చేస్తూ ,ప్రతి సంవత్సరం అనేక చోట్ల కార్యక్రమాలు నిర్వహిస్తూవస్తుంది. నూతన ప్రభుత్వం సావిత్రి భాయ్ పూలే విద్యారంగానికి చేసిన కృషిని, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజంలో మహిళా విద్య కొరకు అనేక ఛీత్కారాలను ఎదుర్కొని ,మొక్కవోని ధైర్యంతో మహిళాభ్యున్నతికి కృషి చేసిన వారి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం ప్రకటిస్తున్నాం.ఇది నిజంగా మహిళాభ్యున్నతి కోసం కృషిచేసిన వారికి గుర్తింపు నివ్వడమే ప్రభుత్వానికి అభినందనలు.

## ఉత్తర హైదరాబాదకు మెట్రో రైలు విస్తరణకు ఆదేశాలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**–నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాదన సమితి ముఖ్య సభ్యుడు డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్**

**– హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వి ఎస్ రెడ్డి ని, యం ల్ ఏ లు కే.వివేకానంద గౌడ్, రాజశేకర్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపి, సత్కరించిన కైటియ అధ్యక్షులు మరియు లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్**



హైదరాబాద్, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి గత రెండు సంవత్సరాల నుండి చేస్తున్న ప్రయత్నాలు ఫలించి మరియు ఉత్తర హైదరాబాద్ కు అందని ద్రాక్షగా ఉన్న ప్యారడైజ్– మేడ్చల్, జేబీఎస్ – శామీర్ పేట్ వరకు మెట్రో రైల్ విస్తరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర కానుకగా అందించడం పట్ల నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాదన సమితి ముఖ్య సభ్యుడు మరియు కైటియ అద్యక్షులు డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ –2 లో భాగంగా ప్యారడైజ్–మేడ్చల్ (23 కిలోమీటర్లు), జెబీఎస్–శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో రైల్ కారిడార్లకు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) చేసేలా అధికారులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల ఉత్తర హైదరాబాద్ ప్రజలకు పండుగ వాతావరణం ఏర్పడిందని హర్షం వ్యక్తం చేసారు. ఈ మెట్రో రైల్ విస్తరణతో నార్త్ సీటీ మరింత వేగంగా అభివృద్ధి చెందడంతోపాటు తో పాటు, ఉత్తర తెలంగాణ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తోలగబోతున్నాయని విశ్వాసం వ్యక్తంచేశారు. డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ, మెట్రో రైల్ కోసం ఇరవై ఇదు వేల మంది ఆన్ లైన్ పిటిసన్ సంతకాలు చేసారని మరియు గల్లి నుండి ఢిల్లీ వరకు ఉన్న నాయకులను అధికారులను కలిసి మెట్రో రైల్ యొక్క ఆవశ్యకతను వివరించి వినతిపత్రాలను అందించామని తెలియజేసారు. గతంలో కూడా కైటియ (కొంపల్లి ఇటి ఎంత్రేప్రేనుర్స్ అసోసియేషన్) ఇలాంటి ప్రయత్నాలు చేసి మేడ్చల్ లో గేట్వే ఐటి పార్క్ సాధించిందని గుర్తుచేసారు. ఈ ప్రాజెక్ట్ పేపర్ కే పరిమితం కాకుండా త్వరగా అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలని తెలంగాణా మరియు భారత ప్రభుత్వాన్ని డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కోరారు.

## తెలంగాణ ఆర్య వైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో పథకాల రూపకల్పన పై చర్చలు



హైదరాబాద్, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ ఆర్య వైశ్య కార్పోరేషన్ కార్యాలయంలో చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త ఆధ్వర్యంలో పథకాల రూపకల్పన పై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చల్లో రాష్ట్రంలోని నిరుపేద ఆర్య వైశ్యులను ఆదుకోవాలని, కార్పోరేషన్ నుంచి వచ్చే పథకాలను మరియు విధి విధానాలను రూపకల్పన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు సుమారు నాలుగు దశలుగా రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ మరియు ఇతర ఇంటెలెక్టుల్స్ తో చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరం,రాష్ట్ర స్థాయి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పథకాల రూపకల్పన మరియు విధి విధానాలపై రాష్ట్ర సంఘాల అధ్యక్షుల సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ చర్చలు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ఆర్య వైశ్యులను కలుపుకుంటూ పథకాలు రూపొందించడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ఆర్య వైశ్యులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ చర్చలు మరియు పథకాలు సంతృప్తిని కలిగిస్తున్నాయి


## జీవంజి దీప్తి అర్జున అవార్డుకు ఎంపికవడం గర్వకారణం

**–వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వరంగల్,02జనవరి,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పారా అథ్లెటిక్ జీవంజి దీప్తి అర్జున అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పురస్కారాలలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పారా అథ్లెటిక్ మూడవ స్థానం సాధించిన సందర్భంగా కేంద్ర క్రీడల శాఖ అర్జున అవార్డుకు ఎంపిక చేసిన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన,వర్ధన్నపేట నియోజకవర్గం పక్షాన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ శ్రీనివాస్

**పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్**



వర్ధన్నపేట,02జనవరి,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
:నూతన సంవత్సరం క్యాలెండర్ 2025ను వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మెరుగు రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో వర్ధన్నపేట మండల పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు కొండేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ 2025ను సీఐ శ్రీనివాస్,ఎస్ఐ మెరుగు రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు సీఐ,ఎస్ఐ లకు శాలువా కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాల భారిన పడకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అభిమానులు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు జెట్టి కృష్ణంరాజు, జలగం మహేష్,గుండె రాజు,కొండేటి బాలకృష్ణ, కొండేటి గణేష్,బొక్కల గణేష్,మేకల చరణ్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.



# బాలయ్య కొత్త పాట రిలీజ్

సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.

# లవ్ స్టోరీని రివీల్ చేసిన క్రీర్తిసురేష్



'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్. తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్. 12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది. 'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం. 2022లో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం. 2024 డిసెంబర్‌లో ఒక్కటయ్యాం. ఆంటోనీ నా కెరీర్‌కు చాలా సపోర్ట్ ఇస్తాడు. తను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం' అని తన ప్రేమ కథను వివరించింది ఈ మహానటి.

# చేసిన సినిమాలన్నీ ఫ్లాప్.. కానీ హాట్‌నెస్ కేరాఫ్ అడ్రస్




సినిమా ఇండస్ట్రీలో చాలా మంది ముద్దుగుమ్మలు స్టార్ హీరోయిన్ రేంజ్ కు వెళ్ళడానికి చాలా ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ కొంతమంది భామలకు అదృష్టం కలిసి రాదు. ఎన్ని సినిమాలు చేసినా అవి ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో మాత్రం క్రేజీ ఫోటోలు, వీడియోలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ కూడా అంతే.. చేసిన సినిమాలన్నీ డిజాస్టర్స్ కానీ అమ్మడి ఫాలోయింగ్ చూస్తే మతిపోవాల్సిందే. ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి.. కానీ క్రేజ్ మాత్రం కేక. అందంలో తనకు తానే సాటి.. పరువాలతో కుర్రకారును తన వలలో వేస్తుంది ఈ కుర్రాది. గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తున్న తొలి సినిమాతోనే అభిమానులను ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకేఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ గా మారిన ముద్దుగుమ్మల్లో ప్రియా ప్రకాష్ వారియర్ ఒకరు. ఈ క్రేజీ బ్యూటీ సినిమాలతో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కుగా బిజీగా గడిపేస్తోంది. చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. కేవలం ఒక్క వీడియో క్లిప్‌తో రాత్రికి రాత్రే పాపులర్ అయ్యింది ప్రియా ప్రకాష్ వారియర్. కన్ను కొట్టి కుర్రకారును కట్టిపడేసింది. ఓరు ఆధార్ లవ్ అనే సినిమాతో పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. కానీ ప్రియా ప్రకాష్ కు మంచి క్రేజ్ వచ్చింది.ఆతర్వాత మలయాళంలో వరుసగా సినిమాలు చేసింది. ఇక తెలుగులో నితిన్ హీరోగా నటించిన చెక్ అనే సినిమాతో అడుగు పెట్టింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కేరళకు చెందిన ఈ బ్యూటీ మలయాళ సినిమాలతో పాటు తెలుగు, హిందీ, కన్నడ సినిమాల్లోనూ నటిస్తోంది. మొన్నామధ్య పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ హీరోయిన్ గా కాదు. తేజ్ సిస్టర్ గా కనిపించింది ఈ భామ. ఈ సినిమా తర్వాత మరో సినిమా ఓకే చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటోంది. హాట్ ఫోటోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ చిన్నది. తాజాగా ఈ భామ షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్ళ మతి పోగొడుతున్నాయి.



# ధనుష్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ విడుదల

గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.

# అడ్వెంచర్‌కు అంతా సిద్ధం




రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా నటించబోతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా అభిమానుల్లో ఆసక్తినెలకొని ఉంది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే కావడం, ఆయన దర్శకత్వంలో మహేష్‌బాబు తొలిసారి నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ హైప్ క్రియేట్ చేస్తున్నది. ఈ సినిమా ఎప్పుడు లాంచ్ అవుతుందోనని అభిమానులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. జనవరిలో పట్టాలెక్కనుందని గతంలోనే వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నేడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ సినిమాను మొదలుపెడతారని తెలిసింది. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో వినిపిస్తున్నది. సాధారణంగా ప్రతీ సినిమా ప్రారంభానికి ముందు ప్రెస్‌మీట్ పెట్టి ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించడం రాజమౌళి ఆనవాయితీ. మరీ ఈ సినిమా విషయంలో ఆయన అదే పద్దతి ఫాలో అవుతారో లేదో వేచిచూడాల్సిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా కోసం వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించారని వార్తలొస్తున్నాయి. కీరవాణి సంగీతాన్నందించనున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మించనున్నారు.